# మనం ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

సోమవారం | 09 | అక్టోబర్ | 2023 | పేజీలు : 8







## సంక్షేమం పేరుతో ప్రజాధనం వృధా

2 లో

అడిగినందుకు ప్రతి పక్షాలపై కేసులు : జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల

రఘునాధపాలెం మండలం

# అభివృద్ధిలో ముందంజ



- రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

**ఖమ్మం, అక్టోబర్ 8(ఖమ్మం బ్యూరో) :** అభివృద్ధిలో రఘునాధపాలెం ముందంజలో ఉందని రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. రఘునాధపాలెం మండలం బుడిదంపాడు, మంచుకొండ గ్రామంలో రూ. 32.13 కోట్లతో చేపట్టిన బ్లాక్ టాప్(బిటి) రోడ్లు, సీసీ డ్రెయిన్లు, సీసీ రోడ్లు, డొంక రోడ్లు, హై మాస్ట్ లైట్స్ పనులకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. బూడిదంపాడు గ్రామంలో ఎన్ఆర్ఇజిఎస్ నిధులు రూ. 49లక్షలతో నిర్మించిన 18 సీసీ రోడ్స్ ను ప్రారంభించారు. ఎస్డీఎఫ్ నిధులు రూ.10 లక్షలతో నిర్మించిన మూడు రోడ్స్, సీఎస్ఆర్ ట్రాన్స్కో నిధులు రూ.10 లక్షలతో అభివృద్ధి చేసిన డొంక రోడ్డు ను ప్రారంభించారు. సుడా నిధులు రూ. 3.50 లక్షలతో నిర్మించిన హై-మాస్ట్ లైట్స్ ను స్విచ్ అన్ చేసి ప్రారంభించారు. మంచుకొండ గ్రామంలో గ్రామీణ రహదారుల నిర్మాణం(సీఆర్ఆర్) నిధులు రూ. 25.50 కోట్లతో నిర్మించనున్న అన్ని ప్రధాన రహదారులకు లింక్ రోడ్స్ (బిటి రోడ్స్) నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఎన్ఆర్ఇజిఎస్ నిధులు రూ. 5.02 కోట్లతో నిర్మించిన 145 పనులు రోడ్స్ డ్రైన్స్ పనులకు శంకుస్థాపన, సిఎస్ఆర్ ట్రాన్స్కో నిధులు రూ. 9 లక్షలతో అభివృద్ధి చేసిన ఒక డొంక రోడ్డు ను ప్రారంభించారు. ఎస్డీఎఫ్ నిధులు రూ. 10 లక్షలతో నిర్మించనున్న 7 పనులకు శంకుస్థాపన చేశారు. సుడా నిధులు రూ. 3.50 లక్షలతో నిర్మించిన హై-మాస్ట్ లైట్స్ ను స్విచ్ అన్ చేసి ప్రారంభించారు. ఖమ్మం నియోజకవర్గంకు 3వేల గృహలక్ష్మి పథకం ఇస్తే ముఖ్యమంత్రి కేసీఆర్‌కి విజ్ఞప్తి చేసి మరో 1000 మంజూరు చేశామన్నారు. అందులో 1,250 గృహలక్ష్మి రఘునాధపాలెం మండలానికే ఇచ్చామన్నారు. త్రాగునీటికి, సాగునీటికి లోటు లేకుండా తీర్చిదిద్దామన్నారు. వ్యవసాయం అద్భుతం సాగుతుందని, కొత్తగా వేల ఎకరాలు సాగులోకి వచ్చినాయని ఆయన తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యుత్, సాగు, త్రాగు నీటి రాకతో వలసలు ఆగిపోయాయని, ఇతర రాష్ట్రాల నుండి ఇక్కడికి ఉపాధి కోసం వలసలు వస్తున్నారని మంత్రి తెలిపారు. విద్య, వైద్యం, కరంటు, వ్యవసాయం, ఉపాధి రంగాలలో గణనీయమైన ప్రగతి సాధించామన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్ ఇఇ కెవికె. శ్రీనివాస్, రఘునాధపాలెం ఎంపిపి గౌరీ, జెడ్పిటిసి ప్రియాంక, ఏఎంసి వైస్ చైర్మన్ వెంకటేశ్వర రావు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## ఎన్నికల కోడ్ వచ్చినా సంక్షేమ పథకాలు ఆగవు

- లబ్ధిదారులే ప్రచార సారథుల కావాలి
- ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య
- గ్రామ గ్రామాన ఎమ్మెల్యే సండ్రకు పూల వర్షంతో స్వాగతం

**సత్తుపల్లి; అక్టోబర్ 08(మనం న్యూస్):** ఎన్నికల కోడ్ వచ్చినా సంక్షేమ పథకాలు అమలు ఆగవని, బీఆర్ఎస్ ప్రభుత్వానికి సంక్షేమ పథకాల లబ్ధిదారులే ప్రచార సారథులై ముఖ్యమంత్రి కేసీఆర్ కి అండగా నిలవాలని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కోరారు. సత్తుపల్లి మండల పరిధిలోని బేతపల్లి, తాళ్లమడ, చెరుకుపల్లి క్రిష్టారం, పలు గ్రామాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సొసైటీ భవనం, పలు సిసి రోడ్లు, బిటి రోడ్లు, కమ్యూనిటీ హాల్స్ కు, లైబ్రరీ రీడింగ్ హల్, హెల్త్ సబ్ సెంటర్, నిర్మాణాలకు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆదివారం శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సత్తుపల్లి నియోజకవర్గాన్ని దళిత బంధు పథకానికి పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశారని, దళితులందరికీ దళిత బంధు అందే విధంగా కృషి చేస్తానని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని 11సార్లు 55 సంవత్సరాలు పాలించిన కాంగ్రెస్‌కు బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇన్ని సంక్షేమ పథకాలు ఎందుకు గుర్తు రాలేదని ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ప్రజా రంజిక పాలన అందించిన వారిలో ఎన్టీ రామారావు తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కిష్టారం జేవిఆర్‌ఓ 2లో..

# రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే..

- ప్రజలు తలుచుకుంటే జరగనిదంటూ ఏదీ లేదు
- టీపీసీసీ ప్రచార కమిటీ కో-చైర్మన్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- చుంచుపల్లి, కొత్తగూడెం మండలాల్లో భారీ చేరికలు
- కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పొంగులేటి

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 8 (మనం ప్రతినిధి):** ప్రజలు తలుచుకుంటే జరగనిదంటూ ఏదీ లేదని ఎందరికో అధికారం ఇచ్చారని మరెందరినో అధికారం నుండి కూల్చారని, ప్రజాస్వామ్యంలో ప్రజలే న్యాయ నిర్ణేతలనీ వారి ఆశీస్సులు ఉంటే ఏదైనా సాధ్యమేనని టీపీసీసీ ప్రచార కమిటీ కో-చైర్మన్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, రాష్ట్ర నాయకులు ఊకంటి గోపాలరావు, తూము చౌదరి, ఆళ్ళ మురళి నేతృత్వంలో చుంచుపల్లి మండలంలోని చుంచుపల్లి తండా, కొత్తగూడెం మున్సిపాలిటీ 5 వార్డ్ లలో 150 కుటుంబాల నుండి సుమారు 400 మంది పలు



పార్టీల ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా



పొంగులేటి మాట్లాడుతూ , కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే జరిగే అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని, కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలకు ఆకర్షితులై ప్రజలు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందనీ వివరించారు. చుంచుపల్లి తండా రైతులు తమ పంట పొలాలకు వెళ్లాలంటే గోధుమ వాగు ఉండటం వల్ల సుమారు 6 కిలోమీటర్లు తిరిగి వెళ్లాల్సి వస్తుందని పొంగులేటికి వినతిపత్రం ఇవ్వగా కాంగ్రెస్ ప్రభుత్వ 2లో..

# కార్యకర్తలే బలం.. బలగం

### మంచి మెజార్టీతో మదన్ లాల్ ను గెలిపించుకుందాం
### ఎంపీ నామ నాగేశ్వరరావు
### కేసీఆర్ హ్యాట్రిక్ ఖాయం :ఎమ్మెల్యే రాములు నాయక్
### సేవ చేసి రుణం తీర్చుకుంటా! : మదన్ లాల్

**కొణిజర్ల, అక్టోబర్ 08(మనం న్యూస్):** మదన్ లాల్ ను మంచి మెజార్టీతో గెలిపించుకుంటేనే కేసీఆర్ వద్ద మనందరి గౌరవం మరింతగా పెరుగుతుందని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. కొణిజర్ల మండలం తీగల బంజారలో ఆదివారం పార్టీ మండల అధ్యక్షులు చిరంజీవి అధ్యక్షతన జరిగిన పార్టీ మండల నాయకులు, ముఖ్య కార్యకర్తల సమావేశంలో నామ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. కొణిజర్ల మండలం మంచి అవగాహన ఉన్న మండలమని, గతంలో తనకి ఈ మండలం నుంచి మంచి మెజార్టీ వచ్చిన విషయాన్ని నామ గుర్తు చేశారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో కూడా గట్టి నాయకత్వం ఉన్న ఈ మండలం నుంచి మదన్ లాల్ కు బ్రహ్మాండమైన మెజార్టీ రావాలని ఆకాంక్షించారు. కార్యకర్తల కష్టం వల్లనే నేడు మనందరికీ పదవులు దక్కాయన్న సంగతి మరువకూడదని, కార్యకర్తలే మన బలం... బలగమని నామ చెప్పారు. రైతు బిడ్డగా తనకు అన్నదాతల కష్టాలన్నీ తెలుసని, దేశంలో ఏ రాష్ట్రంలో లేవిధంగా సీఎం కేసీఆర్ రైతు, సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. రైతు బంధు కింద 73 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేయడం చరిత్ర అన్నారు. మాయ, మోసపు మాటలు నమ్మి, నష్టపోవద్దని, వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, కేసీఆర్ హ్యాట్రిక్ తథ్యమన్నారు. కేసీఆర్ మూడోసారి సీఎం కావడం ద్వారా మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. త్వరలోనే సీతారామ ప్రాజెక్టు కూడా పూర్తి అవుతుందని, తద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పంటలు పుష్కలంగా పండుతాయని నామ అన్నారు. ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ మాట్లాడుతూ కేసీఆర్ తెలంగాణా సీఎం కావడం మనందరి అదృష్టమని,ఆయన నాయకత్వంలో మళ్లీ ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయమని, కేసీఆర్ హ్యాట్రిక్ తథ్యమన్నారు. మదన్ లాల్ ను మంచి మెజార్టీ తో గెపించుకోవడం ద్వారా మన గౌరవం మరింత ఇనుమడిస్తుందన్నారు. అందరం సమైఖ్యంగా ముందుకు కదులుదామని పిలుపునిచ్చారు. వైరా అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ మాట్లాడుతూ మీలో ఒక్కడిగా వుంటూ ప్రజా సేవ చేసుకునే భాగ్యం కల్పించాలని అభ్యర్థించారు.దీవించి, మంచి మెజార్టీతో గెలిపిస్తే సేవ చేసుకుని ,నియోజక వర్గ ప్రజల రుణం తీర్చుకుంటానని పేర్కొన్నారు.



కార్యక్రమంలో రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, జెట్పీటీసీ పోట్ల కవిత, పోట్ల శ్రీనివాసరావు, ఏలూరి శ్రీనివాసరావు, పార్టీ వైరా మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు , జిల్లా టెలికాం సలహా మండలి సభ్యులు చిత్తారు సింహాద్రి యాదవ్, నామ సేవా సమితి నాయకులు చీకటి రాంబాబు, రేగళ్ల కృష్ణ ప్రసాద్, సొసైటీ చైర్మన్ చెరుకుమల్లి రవి,చల్లా మోహన్ రావు, సర్పంచ్ అఫ్జల్ బీ, మాధవరావు, బండారు కృష్ణ, బోడపోతుల బాబు, పాముల వెంకటేశ్వర్లు, కిలారు కిరణ్, జడ మల్లేష్, పోసుల శ్రీనివాసరావు, సాయిని నర్సయ్య, చల్లగొండ రమేష్, లాల్ సింగ్, మాలోత్ రామదాస్ , చల్లా నరసింహారావు, అనుమోలు శ్రీను, వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, సొసైటీ చైర్మన్లు, గ్రామ శాఖ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**భారీ ర్యాలీ – ఘన స్వాగతం**

ఈ సందర్భంగా ఊరి బయట నుంచి తీగల బంజారలోని2 ఫంక్షన్ హాలు వరకు భారీ ర్యాలీ నిర్వహించి, ఎంపీ నామ నాగేశ్వరరావు కు అపూర్వ స్వాగతం పలికారు. నామ ప్రచార రథం పై ఉండి, అభివాదం చేస్తూ ముందుకు కదిలారు.పార్టీ కార్యకర్తలు వారిపై పూల వర్షం కురిపించారు. మహిళలు హారతులు, వీర తిలకాలతో స్వాగతం పలికారు.

**సమీక్ష...దిశ నిర్దేశం**

ఈ సందర్భంగా ఎంపీ నామ నాగేశ్వరరావు గ్రామాలు, బూత్ ల వారీగా గ్రామ, మండల నాయకులతో సమీక్షించి, దిశా నిర్దేశం చేశారు. రానున్న ఎన్నికల్లో ప్రతి బూత్ నుంచి పార్టీ అభ్యర్థికి మంచి మెజార్టీ వచ్చేందుకు కృషి చేయాలని ఎంపీ నామ గ్రామ నాయకులను కోరారు.

# సంక్షేమం పేరుతో ప్రజాధనం వృధా

### అడిగినందుకు ప్రతి పక్షాలపై కేసులు : జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్

**ఖమ్మం, అక్టోబర్ 7(మనం న్యూస్) :** సంక్షేమం పేరుతో ప్రజాధనాన్ని టిఆర్ఎస్ ప్రభుత్వం పార్టీ కార్యకర్తలకే పంచిపెడుతుందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఆరోపించారు. ఆదివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ తో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ.. ఎన్నికల సమీపిస్తున్న వేళ రాష్ట్ర ప్రభుత్వం హడావిడిగా వివిధ రకాల పథకాల పేరుతో బిఆర్ఎస్ కార్యకర్తలను మేపుతోందని విమర్శించారు. దళిత బంధు, బీసీ ఋణాల చెక్కులు పంపిణీలో చాలా అవకతవకలు జరుగుతున్నాయని దీనిపై అఖిలపక్ష ఆధ్వర్యంలో శాంతియుతంగా నిరసన చేపడుతున్న ప్రతిపక్షాలపై అక్రమ కేసులు బనాయించడం నియంతత్వానికి నిదర్శనమని అన్నారు. దీన్ని జిల్లా కాంగ్రెస్ కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. పదేళ్లుగా గుర్తు రాని ప్రజలు ఎన్నికలు వస్తుంటే గుర్తు వచ్చారా అని ప్రశ్నించారు. మంత్రి కేటీఆర్ దేశ దిమ్మరిలా జిల్లాలో తిరుగుతూ కాంగ్రెస్‌పై విషం చిమ్ముతున్నారని అన్నారు. కాంగ్రెస్ లేకుంటే మీ కుటుంబానికి మీకు మంత్రి పదవులు వచ్చేవి కావు అనే విషయం గుర్తు చేసుకోవాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రకటించిన మ్యానిఫెస్ట్ ను బిఆర్ఎస్ కాపీ కొట్టిందని కెటిఆర్ సోయి లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ఇచ్చిన మాట తప్పే పార్టీ కాదని బిఆర్ఎస్ ల ఆచరణ సాధ్యం కాని హామీలు ఇవ్వదని హితవు పలికారు.జిల్లాలో మంత్రి చేసిన అక్రమాలను కప్పి పుచ్చుకోవడానికే ప్రగతి బజన చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇంకా బిఆర్ఎస్ ను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని దీమా వ్యక్తం చేశారు. నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ..ఎన్నికలు సమీపిస్తుండటంతో బి ఆర్ ఎస్ కనుగుళ్లో దాకున్న ఎలుకల్ల బయటకు వస్తున్నారని ఎద్దేవా చేశారు. అబద్ధపు హామీలతో పదేండ్లుగా అధికారంలో ఉండి ప్రజలు మోసం చేశారని ఎన్నికల వస్తుండడంతో కొత్త బిచ్చగాల్ల బిఆర్ఎస్ నాయకులు జిల్లాల పర్యటన చేస్తున్నారని అన్నారు. జర్నిస్టులకు ఇండ్లు పంపిణీ చేస్తామని మభ్య పెట్టారని ఏ ఒక్క వర్గం వారు కూడా బిఆర్ఎస్ ప్రభుత్వంలో సుఖంగా లేరని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ఉద్యమ ఆకాంక్ష నెరవేర్చడం ఒక్క కాంగ్రెస్ తోనే సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు,జిల్లా ఓబిసి సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్,కార్పొరేటర్ మలీదు వెంకటేశ్వర్లు, ఖమ్మం నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఏలూరి రవికుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ పట్టాలు పంపిణి

**సత్తుపల్లి అక్టోబర్ 08(మనం న్యూస్) :** సత్తుపల్లి మండలం పరిధిలో కిష్టాపురం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ పట్టాలను 30 కుటుంబాలకు ఆదివారం ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పంపిణి చేశారు. వికలాంగురాలు విజయకు ప్రత్యేకంగా ఎమ్మెల్యే సండ్ర ఆమె ఇంటికి స్వయంగా తీసుకువెళ్ళి పట్టాను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేదింటి డబల్ బెడ్ రూమ్ ఇల్లు కళా సాకారం చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు, ఈకార్యక్రమంలో ఆర్ ఐ జానిమియ్ ,జడ్పిటిసి సభ్యులు కె.రామారావు, స్థానిక సర్పంచ్ దారవత్ పుల్లమ్మ, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వర రావు, ఎంపిటీసీ మండలాధ్యక్షుడు తుంబురు కృష్ణ రెడ్డి, సొసైటి మందపాటి వెంకటరెడ్డి, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీలపు రెడ్డి హరికృష్ణ రెడ్డి, బీఆర్ నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు,....

## మైనార్టీల సంక్షేమానికి సర్కారు పెద్దపీట

### ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య
### ముస్లిం మహిళలకు కుట్టు మిషన్లు పంపిణి



**సత్తుపల్లి, అక్టోబర్ 08(మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి సర్కారు పెద్దపీట వేస్తున్నదని సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య అన్నారు. మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని 92 మంది ముస్లిం మహిళలకు మంజూరైన కుట్టు మిషన్లను కొత్తూరు రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అందజేశారు, రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీలకు అందిస్తున్న ఒక లక్ష ఆర్థిక సాయం చెక్కులను నియోజకవర్గంలోని 32 మంది లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, జడ్పిటిసి సభ్యులు కూసం పూడి రామారావు, ఎంపిపీ దొడ్డ హైమావతి శంకర్రావు, కొత్తూరు సర్పంచ్ ఒగ్గు విజయలక్ష్మి శ్రీనివాసరెడ్డి, తుంబురు కృష్ణారెడ్డి, మందపాటి వెంకటరెడ్డి, శీలపు రెడ్డి హరికృష్ణ రెడ్డి, ముస్లిం మైనార్టీ నాయకులు, టిఆర్ఎస్ నాయకులు మహిళలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో హాజరయ్యారు,......

## రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే..

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పాటు తర్వాత ఖచ్చితంగా గోధుమ వాగుపై చాప్టా ఏర్పాటు కోసం కృషి చేస్తానన్నారు. అలాగే కొత్తగూడెం మున్సిపాలిటీలో ఉన్నప్పటికీ తాముంటున్న ప్రాంతంలో కనీస సౌకర్యాల కోసం ఇబ్బంది పడుతున్నామని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తమ ప్రాంతాన్ని దత్తత తీసుకోవాలని 5 వార్డ్ యువత కోరగా స్పందించిన పొంగులేటి తానే స్వయంగా దగ్గరుండి మరి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తానన్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉంటామని కచ్చితంగా రానున్న ఎలక్షన్స్ లో కాంగ్రెస్ పార్టీని కొత్తగూడెం నియోజకవర్గంలో, రాష్ట్రంలో అధికారం రావడానికి తమ వంతుగా కృషి చేస్తామని తెలిపారు.

**డబ్బులు ఎవరిచ్చిన తీసుకోండి ఓటు కాంగ్రెస్ కు వేయండి :**

ఎన్నికల సమయంలో అధికార పార్టీ నాయకులు డబ్బుల సంచులతో వస్తారని, ఆ డబ్బులు వాళ్ల సొంత డబ్బులు కావని ప్రజలు టాక్స్ రూపంలో కట్టిన డబ్బులన్నారు. డబ్బులు ఎవరు ఇచ్చిన తీసుకోని ఇందిరమ్మ రాజ్యం కోసం కృషి చేస్తున్న రాహుల్ గాంధీని దీవించడం కోసం కాంగ్రెస్ పార్టీకే ఓటేయాలన్నారు. కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని కార్యకర్తలు అందరూ తమ వంతుగా ప్రయత్నం చేయాలనీ, ప్రజా సంక్షేమం కోసం చిత్తశుద్ధితో ప్రయత్నిస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టాలని పిలుపునిచ్చారు.. పార్టీలో చేరిన వారిలో చుంచుపల్లి తండా నుండి ఆధ్వర్యంలో భూక్యా చిన్నా, భూక్యా రాందాస్, కున్సోత్ భిక్కు, కున్సోత్ దేవదాస్,కున్సోత్ రవి, మాలోత్ తిరుపతమ్మ, భూక్యా అరుణ, తదితరులు 5 వార్డు నుండి షోయబ్, ఉమర్, సంతోష్, వినోద్, రాజు, రఘు, సోని, రాధ, జయ, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ముఖ్య నాయకులు ఆకునూరి కనకరాజు, పూనెం శ్రీనివాస్, మైనార్టీ నాయకులు గౌస్ భాయ్, అయూబ్ ఖాన్, ఖలీల్ భాయ్, గాలి వెంకన్న, కనకరాజు, సత్యనారాయణ రెడ్డి, సుప్రియ ఆకులూరి, సతీష్, కలకోటి రాజు, మహేష్, అడప నవీన్, ఖమర్, వెంకన్న, కున్సోత్ కిషన్, భూక్యా హేమ్లా, నాగేశ్వరరావు, నిరంజన్ రెడ్డి, శ్యామ్, నరేష్, పండు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ వచ్చినా..

(మొదటి పేజీ తరువాయి)

సిపిఓ నరసింహారావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, జడ్పిటిసి సభ్యులు రామారావు, ఎంపీపీ దొడ్డ హైమావతి శంకర్రావు, సొసైటీ చైర్మన్లు, మందపాటి వెంకటరెడ్డి, మామిళ్ళపల్లి కృష్ణయ్య, ఎంపీటీసీల మండల అధ్యక్షుడు తుంబురు కృష్ణారెడ్డి, బేతపల్లి సర్పంచ్ శ్రీనివాసరావు, సర్పంచ్ మందలపు నాగమణి, కిష్టారం సర్పంచ్ చిట్టి మాల రేణుక ఈశ్వర్, చెరుకుపల్లి సర్పంచి ఇరపా లలిత, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సండ్ర అభిమానులు, పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# విజయవంతమైన నెల నెల వైద్య శిబిరం

### 181 మంది రోగులకు వైద్య సేవలు

**నేలకొండపల్లి, అక్టోబర్ 8(మనం న్యూస్):** సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు అమరజీవి నూతక్కి గంగాధర్ రావు సేవా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం సిపిఐ(ఎం) కార్యాలయం రావెళ్ల సత్యనారాయణ భవనంలో జరిగిన నెల నెల వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ వైద్య శిబిరంలో 181 మంది రోగులకు డాక్టర్లు వైద్య సేవలు అందించారు. వైద్య శిబిరంలో షుగర్, బీపీ, గ్యాస్ ట్రబుల్ జబ్బులకు నెలకు సరిపడా మందులను కేవలం 100 రూపాయలకే అందించారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ కొల్లి అనుదీప్(ఎండి జనరల్ మెడిసిన్), డాక్టర్ గుడిపూడి రాజేష్ (చెవి ముక్కు గొంతు ప్రత్యేక వైద్యులు), డాక్టర్ హస్నద్ బాబా (ఎంబీబీఎస్) రోగులకు వైద్య సేవలు అందించారు. 85 మంది షుగర్ వ్యాధిగ్రస్తులకు, 28 మందికి చెవి ముక్కు గొంతు సమస్యలకు, 36 మందికి సాధారణ జబ్బులకు వైద్య సేవలు అందించగా మరో 32 మందికి శరత్ మాక్సి విజన్ వారిచే కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. నేలకొండపల్లి గ్రామీణ వైద్యుల సంఘం నుండి బండి పుష్పలత, నాగేశ్వరరావు, తానీషా, రోగులకు బిపి చెకప్ చేయగా, వసుంధర ఒకేషనల్ కాలేజీ ప్రిన్సిపాల్ ఈగ అనిల్ కుమార్, విద్యార్థులు షుగర్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ జి ఆర్ సేవ కమిటీ కన్వీనర్ ఏటుకూరి రామారావు మాట్లాడుతూ నెల నెల వైద్య శిబిరానికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందన్నారు. సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై పోరాటాలకే పరిమితం కాకుండా సేవా కార్యక్రమాలను కూడా విస్తృతంగా చేపట్టాలనే లక్ష్యంతో ప్రతి నెల వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో వీటికి అనుబంధంగా మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.




సేవా కార్యక్రమాల నిర్వహణకు ప్రతినెలా సహకరిస్తున్న దాతలకు, డాక్టర్లు, సిబ్బంది, వాలంటీర్లు, ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ్రాఎఖ సేవాకమిటీ సభ్యులు కె.వి రామిరెడ్డి, గుడవర్తి నాగేశ్వరరావు, దుగ్గి వెంకటేశ్వర్లు, శీలం అప్పారావు, దండ సూర్యనారాయణ, వల్లంచెట్ల భాస్కరరావు, అపర్ణ, సతీష్, యం నరసింహారావు, భార్గవ, మల్లికార్జున్ వాలంటీర్లుగా సహకరించారు.

# లింగాల కరుణమ్మ సంస్మరణ సభ

### వేలాదిగా హాజరైన ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు





**మధిర, అక్టోబర్ 8 (మనం న్యూస్):** ఖమ్మం జడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ మధిర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్ రాజు మాతృమూర్తి లింగాల కరుణమ్మ ఇటీవల మరణించిన విషయం విధితమే. ఆదివారం మధిర పట్టణం లోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు లింగాల కరుణమ్మ సంస్మరణ సభ ఏర్పాటు చేశారు. ఈ సంస్మరణ సభకు మధిర నియోజకవర్గం లోని అన్ని మండలాల నుండి ప్రజా ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు వేలాదిగా హాజరయ్యారు. మాతృమూర్తి మరణంతో ఉద్వేగాన్ని దిగమింగుకొని కార్యక్రమాన్ని జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు నడిపించారు. ఈ సంస్మరణ సభకు ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు , రాజ్యసభ సభ్యులు వద్ది రాజ్ రవిచంద్ర , ఎమ్మెల్సీ తాత మధుసూదన్ , సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు , డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం , టిడిపి ఖమ్మం పార్లమెంట్ అధ్యక్షులు డాక్టర్ రామనాథం , రైతుబంధు సమితి కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, తెలంగాణ టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు వాసిరెడ్డి రామనాథం, పలువురు ప్రముఖులు ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు, పలు సంఘాల వారు హాజరై లింగాల కమల్ రాజు కుటుంబ సభ్యులను పరామర్శించి సంఘీభావం తెలిపారు.

# 10న ఖమ్మంలో నిరుద్యోగ నిరసన ర్యాలీ

### డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డు మధు

**నేలకొండపల్లి, అక్టోబర్ 8(మనం న్యూస్) :** రాష్ట్రంలో నిరుద్యోగ వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ వైఖరిని నిరసిస్తూ ఈ నెల 10న ఖమ్మంలో జరిగే నిరుద్యోగ నిరసన ర్యాలీని జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డు మధు పిలుపునిచ్చారు. నిరుద్యోగ ర్యాలీ జయప్రదం కోరుతూ ఆదివారం మండలంలోని గువ్వలగూడెం, ఆరెగూడెం, రాజేశ్వరపురం గ్రామలలో డివైఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం రాసాల నవీన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా బొడ్డు మధు మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో, యువజన సమస్యలను పరిష్కరించడంలో ముఖ్యమంత్రి కెసిఆర్ ఘోరంగా విఫలమయ్యారని విమర్శించారు. యువజన సమస్యల పరిష్కారానికై ఈ నెల 10న ఖమ్మం పేవిలియన్ గ్రౌండ్ నుండి పాత కలెక్టరేట్ వరకు వేలాదిమంది నిరుద్యోగ యువతతో నిరసన ర్యాలీ, మహా ప్రదర్శన, ధర్నా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఖమ్మం జిల్లాలో మినీ పరిశ్రమలు ఏర్పాటు చేసి స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీని వెంటనే నిర్మించాలని, నిరుద్యోగ భృతి పదివేల రూపాయలు ఇవ్వాలని, ఎటువంటి షరతులు లేకుండా అర్హులైన నిరుద్యోగ యువకులందరికీ బ్యాంకు రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మెగా డిఎస్సి నిర్వహించి ఉద్యోగాలు కల్పించాలని, టీఎస్పీఎస్సీ బోర్డును ప్రక్షాళన చేసి గ్రూప్ వన్ పరీక్షలు వెంటనే నిర్వహించాలని, జిల్లాలో జనరల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని, దేశంలో, రాష్ట్రములో ఖాళీగా ఉన్న పోస్టులకు వెంటనే నోటిఫికేషన్ విడుదల చేయాలని, శ్వేత పత్రం విడుదల చేసి జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని తదితర డిమాండ్లతో నిరుద్యోగ ర్యాలీలో గట్టిగా నినదించనున్నట్లు




తెలిపారు. రానున్న ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు యువతకు అవకాశాలు కల్పించాలని, రానున్న ఎన్నికల్లో నిరుద్యోగ, యువజన సమస్యలే ప్రధాన ఎజెండాగా ఉండే విధంగా ఈ మహా ప్రదర్శన, ధర్నా జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ నాయకులు శ్రీను, జి నవీన్, సూర్యనారాయణ, భరత్ కుమార్, శ్రీనివాస్, నాగేంద్రబాబు సీనియర్ నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు, మారుతి కొండలరావు పాల్గొన్నారు.

# బిటిపిఎస్ సింగం

### జెన్కో ఎస్పీ, సిఈఓల చేత విజిలెన్స్ కానిస్టేబుల్‌కు ప్రశంసలు



**మణుగూరు, అక్టోబర్ 8 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు, పినపాక సరిహద్దులో గల భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ నందు విజిలెన్స్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న దిలీప్ తను చేస్తున్న ఉద్యోగానికి వన్నె తెచ్చాడని చెప్పొచ్చు. బి టి పి ఎస్ నందు గత మూడు సంవత్సరాల నుండి విధులు నిర్వహిస్తూ ప్లాంటు నందు ఇటు అధికారులతోనూ తన సహచర ఉద్యోగస్తులతోనూ మంచి పేరు సంపాదించుకొని విధి నిర్వహణలో భాగంగా పవర్ ప్లాంట్ నందు దొంగతనం గా బయటకి తరలిస్తున ఇనుము, కాపర్ దొంగలను వారి వాహనాలను పట్టుకొని ఎంతోమంది దొంగలను మణుగూరు పోలీస్ స్టేషన్ నందు ఇంకా బయ్యారం పోలీస్ స్టేషన్లో కూడా దాదాపు 25 ఎఫ్ఐఆర్ ను చేయించారు. తను నిర్వహించే విధుల్లో చురుకుగా ఉండి ప్లాంట్ చీఫ్ ఇంజనీర్ ద్వారా ఇంకా తెలంగాణ జెన్కో ఎస్పీ ద్వారా ఎన్నో ప్రశంసా ఎన్నో పత్రాలను పొందాడు. ఉత్తమ సేవకు గుర్తింపుగా గతంలో హెచ్ఆర్ డైరెక్టర్ హైదరాబాద్ నుండి కూడా ప్రశంసాపత్రాన్ని పొందాడు. గతంలో ఐరన్ లోడ్ తో లారీ దొంగతనం గా బయటకు వెళ్లిన కీలకమైన కేసులో పురోగతి సాధించాడు.ప్రస్తుతం పాల్వంచ కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్ కు బదిలీ అయ్యాడు.

# 10న ఖమ్మంలో జరిగే నిరుద్యోగ నిరసన ర్యాలీకి నిరుద్యోగ యువత కదిలిరండి

### డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల రమేష్

**కామేపల్లి, అక్టోబర్ 08(మనం న్యూస్) :** నిరుద్యోగ భృతి ఇవ్వకుంటే,టి.యస్.పి యస్.సి బోర్డుని రద్దు చేయకుంటే వచ్చే ఎన్నికలలో బి.ఆర్.యస్ ని, కేసిఆర్ నీ నిరుద్యోగులు,యువకులు బహిష్కరించాలని, అక్టోబర్ 10న ఖమ్మంలో జరిగే నిరుద్యోగ నిరసన ర్యాలీకి నిరుద్యోగ యువత కదిలిరావాలని డి.వై.యఫ్.ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల.రమేష్ పిలుపునిచ్చారు. స్థానిక కామేపల్లి మండలం పింజరమాడుగు గ్రామంలో డి.వై.యఫ్.ఐ గ్రామ ముఖ్య కార్యకర్తల సమావేశం సాయి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రమేష్ మాట్లాడుతూ యువజన సమస్యల పరిష్కారానికి అక్టోబర్ 10న ఖమ్మం పేవిలియన్ గ్రౌండ్ నుండి పాత కలెక్టరేట్ వరకు జరిగే మహా ప్రదర్శన ధర్నాను జయప్రదం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. ఖమ్మం జిల్లాలో మినీ పరిశ్రమలు ఏర్పాటు చేసి స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీని వెంటనే నిర్మించాలని నిరుద్యోగ భృతి పధివేలు ఇవ్వాలి వెంటనే విధివిధానాలు ప్రకటించాలని ఎటువంటి షరతులు




లేకుండా అర్హులైన యూత్ అందరికీ బ్యాంకు రుణాలు ఇవ్వాలని మెగా డిఎస్సి నిర్వహించాలని టీఎస్పీఎస్సీ బోర్డును ప్రక్షాళన చేసి గ్రూప్ వన్ పరీక్షలు వెంటనే నిర్వహించాలని. ఖమ్మం జిల్లాలో జనరల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని దేశంలో రాష్ట్రములో ఖాళీగా ఉన్న పోస్టులకు వెంటనే నోటిఫికేషన్ విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్రంలో శ్వేత పత్రం విడుదల చేసి జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని రానున్న ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు యువతకు అవకాశాలు కల్పించాలని ఇలా అనేక యువజన సమస్యలపై జరిగే ఈ మహా ప్రదర్శన ధర్నాను యువతి యువకులు పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. రానున్న ఎన్నికల్లో నిరుద్యోగ, యువజన సమస్యలే ప్రధాన ఎజెండాగా ఉండే విధంగా ఈ మహా ప్రదర్శన, ధర్నా జరగాలని అన్నారు. అనంతరం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి దుగ్గి. కృష్ణ,డి.వై. యఫ్. ఐ నాయకులు బొడ్డు. వెంకటేష్,సందీప్,మోహన్, సాయి,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన

**ఖమ్మం, అక్టోబర్ 8(మనం బ్యూరో) :** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్ లలో రూ. 5.83 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆదివారం శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి, 20వ డివిజన్ రామచంద్రయ్య నగర్ లో రూ. 50 లక్షల ఎల్ఆర్ఎస్ నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్స్, 32వ డివిజన్ జహీర్పుర లో రూ.90 లక్షల ఎస్డీఎఫ్ నిధులతో, రూ. 10 లక్షల సిడిపి నిధులు రూ.10 లక్షలతో నిర్మించనున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు, 50వ డివిజన్ మామిళ్లగూడెంలో రూ.28.50 లక్షల ఎల్ఆర్ఎస్ నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, 57వ డివిజన్ రమణగుట్ట ఎస్సి కాలనీ హనుమాన్ నగర్ నందు రూ.20 లక్షల ఎల్ఆర్ఎస్ నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్లు, ఎస్డీఎఫ్ నిధులు రూ.50 లక్షలతో నిర్మించనున్న సీసీ డ్రెయిన్ల నిర్మాణ పనులకు, 7వ డివిజన్ టేకులపల్లి, లక్ష్మీ నగర్ నందు నిధులు ఎస్డీఎఫ్, ఎల్ఆర్ఎస్ నిధులు రూ.1 కోటితో నిర్మించనున్న సీసీ రోడ్స్, సీసీ సైడ్ డ్రైన్స్, నిర్మాణ పనులకు, 8వ డివిజన్ గోపాలపురంలో ఎల్ఆర్ఎస్, సుడా నిధులు రూ.1.85 కోట్లతో నిర్మించనున్న సీసీ రోడ్స్, సీసీ సైడ్ డ్రైన్స్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఖమ్మం నగరంలో ప్రస్తుతం చేస్తున్న అభివృద్ధికి తీసుకొచ్చినన్ని నిధులు ఏ నియోజకవర్గంలో రాలేదు అని అన్నారు. ఇంకా చాలా అభివృద్ధి పనులు జరుగుతాయని, అన్ని పనులు పూర్తి చేస్తామని ఆయన తెలిపారు. ఇక్కడ ఒక్కో గజం రూ.10 వెలు ఉందని, రానున్న రోజుల్లో రూ.20 వేలు అవుతుందని, అత్యంత ఖరీదైన ప్రాంతంగా మారుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, డిసిసిబి చైర్మన్ కూరాకుల



నాగభూషణం, సుడా చైర్మన్ విజయ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, డిఈ లు నవ్య జ్యోతి, రంగారావు, కార్పొరేటర్లు సరస్వతి రవి నాయక్, రాపర్తి శరత్, పగడాల నాగరాజు, అబ్బాస్, పరశురాం, దోరేపల్లి రవి, దేవభక్తుని కిషోర్ బాబు, సురేష్ నాయక్, గొల్లపూడి హరికృష్ణ, ఆత్కురి హనుమాన్, అధికారులు, డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి పరుగులు

## ..గ్రామాల అభివృద్దే బీఆర్ఎస్ లక్ష్యం

**ఆళ్లపల్లి, అక్టోబర్ 8 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు ఉరకలు వేస్తున్నాయని ముఖ్యంగా ఏజెన్సీ గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా సీఎం కేసీఆర్ ముందడుగు వేస్తున్నారని ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాయం నరసింహారావు అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం మండల పరిధిలోని 12 గ్రామపంచాయతీలోని వివిధ గ్రామాలకు మంజూరైన మొత్తం 28 సిసి రోడ్లకు శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కామాల అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతుందని ఈ సందర్భంగా మండలంలో అనేక గ్రామాలలో సిసి రోడ్లను మంజూరు చేయడం జరిగిందని మంజు అయినా రోడ్డు లకు ఒక్కో రోడ్డుకి ఐదు లక్షల చొప్పున మొత్తం ఒక కోటి 40 లక్షలు మంజూరు చేయడం హర్షణీయం అన్నారు.దేశానికి పల్లెలే పట్టుకొమ్మలని పల్లెల అభివృద్ధి చెందితే దేశం అభివృద్ధి భావించిన ముఖ్యమంత్రి కేసీఆర్ గారి ఆలోచన మేరకు ప్రతి గ్రామంలో సిసి రోడ్లు నిర్మించడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు కృషితో మట్టి రోడ్లను సిసి రోడ్లుగా మార్చడం జరుగుతుందని అది ఆయనకే సాధ్యమవుతుందని అన్నారు. పల్లెలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ,విప్ కాంతారావుకు బీ ఆర్ఎస్ నాయకులు ఎప్పుడూ తమ వెంటే ఉంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ జీన్స్ సాధించడం ఖాయమని అభివృద్ధి చేస్తున్న పార్టీని ప్రజలే ముందుండి గెలిపిస్తారని నమ్మకం మాకు ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు కొమరం వెంకటేశ్వర్లు, సర్పంచులు శంకర్ బాబు, నరసింహారావు, ప్రేమకల, ఉప సర్పంచ్ కుర్రకమల, వెంకటనారాయణ, నిర్మల, టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బాబా, ఉప సర్పంచ్ కుర్ర కమల, నాయకులు వేమూరి రాంబాబు, యాసరపు బాబు, తాళ్ళపల్లి సాయన్న, రవికుమార్ , సత్యం, శ్రావణ్ వెంకన్న కిషోర్ బాబు, నరేష్, రాము, రవి ,బాబురావు, తదితరులు పాల్గొన్నారు



# మణుగూరు ను రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలి

## ... 24 గంటల దీక్ష చేపట్టిన తారప్రసాద్

**మణుగూరు, అక్టోబర్ 8 (మనం న్యూస్)** :పినపాక నియోజకవర్గం మండల కేంద్రంగా ఉన్న మణుగూరును రెవిన్యూ డివిజంగా చేయాలని సామాజిక సేవకుడు తార ప్రసాద్ 24 గంటల నిరాహారదీక్ష చేపట్టాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే రేగా కాంతారావు తను 2015 సెప్టెంబర్ 4 న స్టేట్మెంట్ కు కట్టుబడి మణుగూరు మండలాన్ని రెవెన్యూ డివిజన్ లేదా జిల్లా కేంద్రంగా ప్రకటించాలని, వెంటనే అఖిలపక్షం ఏర్పాటు చేసి రెవెన్యూ డివిజన్ జీ వో ను తెప్పించాలని డిమాండ్ చేశారు. అన్ని అర్హతలు ఉన్న మణుగూరు మండలాన్ని రెవెన్యూ డివిజన్ చేయటంలో రేగా కాంతారావు విఫలం అయ్యారని విమర్శించారు. జానంపెట, అనంతారం , మొండికుంట గ్రామాలను మండల కేంద్రముగా ప్రకటించాలని, సుదూర ప్రాంతాల అభివృద్ధికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. మాజీ రాజ్యసభ సభ్యులు, ఎస్ టీ నియోజక వర్గాల రాష్ట్ర చైర్మన్, జాతీయ కార్యవర్గ సభ్యులు గరికపాటి మోహన్ రావు చరవాణి ద్వారా ప్రశంసించారు. తార ప్రసాద్ చేస్తున్న శాంతియుత ఉద్యమానికి బీజేపీ పార్టీ పూర్తి మద్దతు ఉంటుందని బిజేపీ నియోజక వర్గ ఇంచార్జీ జాడి దేవేంద్ర వర ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు లింగంపల్లి రమేష్, జిల్లా సెక్రటరీ ముత్యాల వెంకటేశ్వర రావు, జిల్లా బీఎస్పీ ఇంచార్జీ నల్లగట్ల. రఘు, నియోజక వర్గ అధ్యక్షులు బూర్గుల కరనాకర్, పినపాక కన్వీనర్ ఇసంపల్లి. శివ, నియోజక వర్గ ప్రధాన కార్యదర్శి ఎస్కే. సలీం బాబా, మణుగూరు మండల అధ్యక్షులు పిక. మలిఖర్జున రావు, మండల ప్రధాన కార్యదర్శి గుగులోత్ నవీన్ కుమార్, లయన్స్ క్లబ్ సభ్యులు మోహన్ రావు, ఆశ్వపూరం టీడీపీ నాయకులు , పినపాక మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు. తదుపరి బీజేపీ పార్టీ పినపాక నియోజక వర్గ కన్వీనర్ భిక్షపతి దీక్ష విరమింప చేశారు.



## మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



**ఏన్కూరు, అక్టోబర్ 8(మనం న్యూస్):** రైతులకు పసుపు బోర్డు ప్రకటించిన సందర్భంగా బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు నల్లబోతుల రమేష్ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ.. ములుగు జిల్లాలో సమ్మక్క, సారక్క గిరిజన యూనివర్సిటీ, నిజామాబాద్ జిల్లాలో రైతుల చిరకాల వాంఛ అయిన పసుపు బోర్డును ప్రధాని నరేంద్ర మోడీ ప్రకటించడం సంతోషకరమని, ఈ సందర్భంగా మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేయటం గర్వకారణమని అన్నారు. అనంతరం పలువురు రైతులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి నరుకుల్లా వెంకటేశ్వర్లు, దళిత మోర్చా మండల అధ్యక్షుడు రెంటపల్లి నారాయణ, పార్టీ ఉపాధ్యక్షుడు మోరెబోయిన కృష్ణ, వజినేపల్లి దర్గయ్య, ఎర్పుల బిక్షం, దివ్య, రాజేందర్, శీను తదితరులు పాల్గొన్నారు.

## ఏన్కూరులో మదన్ లాల్ పర్యటన



**ఏన్కూరు, అక్టోబర్ 8(మనం న్యూస్)**: మండల కేంద్రంలో వైరా బిఆర్ఎస్ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ ఆదివారం పర్యటించారు. స్థానిక ఉషోదయ పాఠశాల ప్రిన్సిపాల్ చావా ప్రభాకర్ మనవరాలి అన్నప్రాసన్న వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. అనంతరం ఏన్కూరులో హోటల్ శ్రీశైలంగా సుపరిచితుడైన శ్రీశైలం అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న మదన్ లాల్ వారి నివాసానికి వెళ్లి శ్రీశైలం పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో దిశా జిల్లా కమిటీ సభ్యులు బాదావత్ బాలాజీ, ఎంపీటీసీ వాసిరెడ్డి వెంకటేశ్వరరావు, ఉప సర్పంచులు వేముల రమేష్ బాబు, నామ వెంకయ్య, నాయకులు పొన్నం హరికృష్ణ, మాదినేని అశోక్, భూక్య బాలాజీ, చీటీ కోటేశ్వరరావు, ముదిగొండ నాగేశ్వరరావు, అజ్మీరా రైలు, ప్రతాపనేని రవి బాబు, ఏరువ నవీన్, బట్టు హనుమంత రెడ్డి, పఠాన్ జలాల్ ఖాన్, మాజీ సర్పంచ్ చిర్రా వెంకన్న, పిల్లలమర్రి రాంబాబు, శంకర్, మాదినేని సాయి, రాజ్ కుమార్, షేక్ నజీర్, శేఖర్, కొరకొప్పుల శీను, రాకేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 11న జరిగే దేశ వ్యాప్త ఆందోళనలను జయప్రదం చేయండి



**మధిర, అక్టోబర్ 8(మనం న్యూస్):** గ్రామీణ ఉపాధి హామీ చట్టం కాపాడుకుందామనే నినాదంతో ఈ నెల 11న జరిగే దేశవ్యాప్త ఆందోళనలను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి తెలప్రోలు రాధాకృష్ణ పిలుపునిచ్చారు. ఆదివారం మధిర పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఢిల్లీలో మోడీ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామీణ ఉపాధి పనిని తీసివేయాలని అనేక చర్యలను చేపట్టిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు విల్సన్ ,శివయ్య , సిధవలి ఎస్ కే. మాదారు కపాల్గొన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాల లో ప్రభుత్వ విప్ రేగా కాంతారావు

**బూర్గంపహాడ్, అక్టోబర్ 8 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండల పరిధిలోని లక్ష్మీపురం పంచాయతీలో పినపాక నియోజకవర్గ ప్రభుత్వ విప్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు చేతుల మీదుగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడం జరిగింది. 3 కోట్ల వ్యయం తో లక్ష్మీపురం నుంచి టేకుల చెరువు వరకు గల సిసి రోడ్డు ప్రారంభోత్సవం, 1.5 కోట్ల వ్యయం తో డ్రైన్ ప్రారంభోత్సవం, 15 లక్షల వ్యయం తో బస్సు షెల్టర్ శంకుస్థాపన చేయటం జరిగింది, ఈకార్యక్రమంలో, ఐటిసి పిఎస్ పిడి యూనిట్ హెడ్ సిధార్థ మొహంతి , ఐటిసి పిఎస్ పిడి హేచ్ ర్ జీఎమ్ శ్యామ్ కిరణ్ మేనేజర్ చెంగలరావు బూర్గంపహాడ్ మండల జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణ రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్ స్థానిక సర్పంచ్ సోంపాక నాగమణి, గ్రామ కమిటీ అధ్యక్షులు పోతిరెడ్డి గోవిందరెడ్డి, మాజీ ఎంపీటీసీ ఆవుల రామాంజి రెడ్డి, మాజీ సర్పంచ్ గద్దల ప్రకాష్, వార్డు మెంబర్లు పాలెం దివాకర్ రెడ్డి, తాటి శ్రీను, బందెల వెంకటేశ్వర్లు, తోకల రమణ, కత్తి రమణ, బాదం పుణ్యవతి, చింత వెంకటరామిరెడ్డి, సొసైటీ డైరెక్టర్ మేడం రామిరెడ్డి, గ్రామ పెద్దలు కామిరెడ్డి రామ కొండారెడ్డి, లోకి రెడ్డి పిచ్చిరెడ్డి, కైపు సత్యమరెడ్డి, పేరం వెంకటరామిరెడ్డి, పోతిరెడ్డి బాలి రెడ్డి, పేరం రామంజి రెడ్డి, దుగ్గు ఆదిరెడ్డి, ఆవుల నాగర్జున రెడ్డి, గడ్డం వెంకన్న, నల్లమోతు కృష్ణయ్య, పట్టుకూరి లక్ష్మయ్య, చింతా బ్రహ్మారెడ్డి, లోకిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, గోరింట్ల ప్రభాకర్, సోము లక్ష్మిరెడ్డి, బెల్లంపల్లి శ్రీనివాస్ రెడ్డి, నుసుము వెంకటరామిరెడ్డి, నుసుము రామకోటి రెడ్డి, పాలెం లక్ష్మి రెడ్డి, తూము తిరుపతిరెడ్డి, చింతా వెంకట నాగిరెడ్డి, తాళ్లూరి శ్రీహరి, యువకులు యారం పున్నారెడ్డి, పేరం సంజీవరెడ్డి, పాలెం ప్రకాష్ రెడ్డి,



చాగర్లమూడి జగదీష్, దుగ్గు రాజేష్ శేఖర్ రెడ్డి, ఉమ్మల రెడ్డి బాల శేఖర్ రెడ్డి, ఆవుల పవన్ కుమార్ రెడ్డి, బొల్లా వెంకన్న కెలవత్ శివ, తాటి సారయ్య, కృష్ణ, బిఆర్ ఎస్ పార్టీ నాయకులు కురుకుట్ల చిన్నప్ప రెడ్డి, మండల అధికారులు ఏఇ వెంకటేశ్వర్లు, సెక్రటరీ కిరణ్ మండల నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు, పాల్గొన్నారు.

# ఇంటింటికి కాంగ్రెస్‌కు స్పందన

**కల్లూరు, అక్టోబర్ 08( మనం న్యూస్):** మండల కాంగ్రెస్ అధ్యక్షులు పెద్దబోయిన దుర్గాప్రసాద్ అధ్యక్షతన మండలంలోని బత్తులపల్లి గ్రామంలో బూత్ నెంబర్ 118,119 లలో ఆదివారం కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలతో మమేకమై గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారెంటీ కార్డులను ప్రతి ఇంటికి అందజేశారు. దళితులకు, గిరిజనులకు, మైనార్టీలకు, వృద్ధులకు, విద్యార్థులకు, మహిళలకు, నిరుద్యోగులకు, ఉద్యోగులకు, బీదలకు, బడుగు బలహీన వర్గాలకు ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే అభయ హస్తం 6 గ్యారంటీలను అమలుచేస్తుందని వచ్చే ఎన్నికలలో తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ ప్రకటించిన 6 గ్యారెంటీలను హామీలు అన్నివర్గాల ప్రజలకి ఉపయోగపడేలా ఉండడంతో ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని, ఈ గ్యారెంటీలతో తెలంగాణలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని అన్నారు.ఈ కార్యక్రమంలో స్టేట్ ఎస్సీ డిపార్ట్మెంట్ కన్వీనర్ కొండూరు కిరణ్, బూత్ క్లస్టర్ ఇంఛార్జి, మాజీ ఎంపిటిసి జిల్లెల కృష్ణారెడ్డి, కాంగ్రెస్ నాయకులు కత్తి మాధవరెడ్డి, పొదిల వెంకటేశ్వర్లు, శీలం



శ్రీనివాసరెడ్డి, చుక్కా, తెళ్లూరు రామకృష్ణ, పోతురాజు నరేంద్ర, జంగా నారాయణ రెడ్డి, మంజు, కీసర శ్రీనివాసరెడ్డి, బొడ్డు కృష్ణ, జినుగు భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ స్టేట్ సర్జన్ అషోషియేషన్ బెస్ట్ సర్జన్ గా అవార్డ్ పొందిన డాక్టర్ శంకర్ నాయక్

– అమెరికా,జర్మనీ,చైనా,యుగాండాలలో నిర్వహించిన అత్యంత మెరుగైన సర్జరీలకు దక్కిన అవార్డ్

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 8 (మనంప్రతినిధి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంకు చెందిన ప్రముఖ సర్జన్ డాక్టర్ శంకర్ నాయక్ కు హైదరాబాద్ లో నిర్వహించిన తెలంగాణ స్టేట్ సర్జన్ అషోషియేషన్ సమావేశంలో బెస్ట్ సర్జన్ గా డాక్టర్ శంకర్ నాయక్ కు అవార్డు దక్కింది. ఈ సంధర్భంగా డాక్టర్ శంకర్ నాయక్ మాట్లాడుతూ, అమెరికా, జర్మనీ, చైనా, యుగాండాలలో అత్యంత కీలక సర్జరీలు చేయడం వలన నా మన తెలంగాణ రాష్ట్రంలో బెస్ట్ సర్జన్ గా 2023 అవార్డ్ దక్కినందుకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఇప్పటికే తాను తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాలలో మరియు విదేశాలలో కూడా చాలా సర్జరీలు నిర్వహించానని, ముందు ముందు కూడా చేస్తానని, తన వృత్తి తనకు దైవంతో సమానమని తెలిపారు. కొత్తగూడెం నియోజకవర్గానికి చెందిన డాక్టర్ శంకర్ నాయక్ కి అవార్డు దక్కడం పట్ల, పలువురు రాజకీయ ప్రముఖులు, ఉద్యోగులు, సహ వైద్యులు నియోజకవర్గ ప్రజలు ప్రశంసల వర్షం కురిపించారు



# భీమపాక పెదరాజు కి ఘన సన్మానం

**భద్రాచలం,అక్టోబర్ 8( మనం న్యూస్ ):** నేను సైతం వ్యవస్థపాక అధ్యక్షులు భీమపాక పెదరాజు కి గుర్రం జాషువా స్మారక జాతీయ సేవారత్న అవార్డు వచ్చిన సందర్బంగా వారి మిత్రబృందం పట్టణ పుర ప్రముఖులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఇంజనీర్ రాజారావు, అవులూరి శ్రీనివాసరెడ్డి, సంకా రాజేశ్వరరావు, పామరాజు తిరుమలరావు, భీమపాక సావిత్రి, ధనలక్ష్మి, సుబ్బలక్ష్మి, యస్. వి. రమణ, బిర్రు సుధాకర్, మధు, ముద్దా పిచ్చయ్య, రాజేశ్వరరావు, సీతరాములు, దాసరి శేఖర్, తదితరులు పాల్గొన్నారు. తనకు సన్మానం చేసినందుకు మిత్రులకు, పట్టణ ప్రముఖులకు భీమపాక పెదరాజు కృతజ్ఞతలు తెలిపారు.



## బతుకమ్మ చీరల పంపిణీ

...మూడో వార్డ్ కౌన్సిలర్ కర్నాటి భారతి



**మధిర, అక్టోబర్ 8 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆడపడుచులకు దసరా కానుకగా అందిస్తున్న బతుకమ్మ చీరలును మధిర మున్సిపాలిటీ పరిధిలోని మూడో వార్డ్ (అంబారుపేట) కౌన్సిలర్ కర్నాటి భారతి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఆడపడుచులకు బతుకమ్మ చీరలను అందించిన సీఎం కేసీఆర్ కి, పంపిణీ చేసిన వార్డ్ కౌన్సిలర్ కర్నాటి భారతి కి మహిళలు ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ సందర్భంగా వార్డ్ కౌన్సిలర్ కర్నాటి భారతి మాట్లాడుతూ పేద ప్రజల కోసం ఎన్నో పథకాలు అందించిన సీఎం కేసీఆర్ ముఖ్యమంత్రిగా చేసేందుకు మహిళగా తన వంతు కృషిని చేయడం చేస్తామని, రాష్ట్రంలో కెసిఆర్ మధిర నియోజకవర్గంలో లింగాల కమల్ రాజును ఎమ్మెల్యేగా గెలిపించేందుకు మహిళలంతా కృషి చేస్తామని ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు.

## ప్రతి గిరిజనుడుకు గిరిజన బంధు ఇవ్వాలి

**ఎల్ హెచ్ పి ఎస్. జిల్లా అధ్యక్షుడు దశరథ్ నాయక్**



**కల్లూరు, అక్టోబర్ 08( మనం న్యూస్):** మండల పరిధిలోని చంద్యా నాయక్ తండ నందు మండల అధ్యక్షుడు బానోత్ నందునాయక్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు ధర్మసోత్ దశరథ్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ రెండో తారీఖున ఖమ్మం జిల్లా పర్యటనకు వచ్చిన ఐటీ శాఖ మంత్రివర్యులు తారక రామారావు సత్తుపల్లి నియోజకవర్గంలో ప్రతి దళితునికి దళిత బంధు ఇస్తానని ప్రకటించడం జరిగింది. ఆర్టికల్ 14 ప్రకారం ఎస్సీలకు ఎంత వాటానో ఎస్టీలకు కూడా అంతే వాటా రావాలి. భారత రాజ్యాంగం ప్రకారం బిఆర్ఎస్.ప్రభుత్వం వెంటనే గిరిజన బంధు ప్రకటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తల్లాడ మండల అధ్యక్షుడు భూక్య రవి నాయక్, భూక్య బాలు నాయక్ ,బానోత్ .వీరు నాయక్, నాగరాజు,బాలు నాయక్ ,నరేష్ నాయక్ ,భానోత్ నరేష్ నాయక్ ,బానోత్ శంకర్ నాయక్, కుమార్ నాయక్, మున్నావత్ మోహన్ నాయక్, భూక్య గోపి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ బెట్టింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు

**... భద్రాచలం ఏ ఎస్పీ పరితోష్ పంకజ్**



**భద్రాచలం, అక్టోబర్ 8( మనం న్యూస్):** క్రికెట్ బెట్టింగ్ నిర్వహకుల భరతం పడతామని ఏఎస్పీ పరితోష్ పంకజ్ స్పష్టం చేశారు. అమాయక ప్రజలను, యువకులను లక్ష్యం చేసుకుని ఎక్కువ డబ్బు సంపాదించుకోవచ్చని ఆశలు రేకెత్తించే బెట్టింగ్ నిర్వహకులు ప్రజలను మోసగిస్తే కఠినంగా శిక్షిస్తామని ఆయన హెచ్చరించారు. ప్రస్తుతం ఐసీసీ క్రికెట్ ప్రపంచ కప్ 2023 నేపథ్యంలో భద్రాచలం పట్టణ వాప్తంగా ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి నిఘా వుంచి విస్తృత తనిఖీ చేస్తామ న్నారు. అమాయకుల బలహీనత అసరాగా చేసుకుని బెట్టింగ్కు పాల్పడినా, ప్రోత్సహించినా ఉపేక్షించబోమన్నారు. భద్రాచలం లో ఎక్కడైనా బెట్టింగ్ జరుగుతున్నట్టు తెలిస్తే డయల్ 100కు సమాచారం ఇవ్వాలని కోరారు. బెట్టింప్ప సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని ఏఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు.

# గడప గడపకూ కాంగ్రెస్

..పాల్గొన్న జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య

**ఇల్లందు అక్టోబర్ 08 (మనం న్యూస్):** ఇల్లందు మండలం ఇందిరానగర్ గ్రామ పంచాయతీలో మండల పార్టీ అధ్యక్షుడు, స్థానిక సర్పంచ్,ఎంపీటీసీ ల ఆధ్వర్యంలో చేపట్టిన గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య పాల్గొని ప్రచారం నిర్వహించారు. రాబోవు రోజుల్లో అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రానుందని కాంగ్రెస్ పార్టీతోనే నిరుపేదలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు సాధ్యమని అన్నారు.. రాబోవు రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి స్థలంతో పాటుగా,ఐదు లక్షల రూపాయలు కేటాయింపు...రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా పథకం ద్వారా పది లక్షల రూపాయలతో మెరుగైన వైద్య సేవలు... చేయూత పథకం ద్వారా ఒంటరి మహిళకు ప్రతీనెలా నాలుగువేల రూపాయల ఫించన్ అందజేత... గృహజ్యోతి పథకం ద్వారా ప్రతీ కుటుంభానికి 200 యూనిట్లఉచితవిద్యుత్...మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రతీనెలా 2,500 రూపాయలు అందజేత..రైతు బరోసా పథకం ద్వారా రైతులతో పాటుగా కౌలు రైతులకు ప్రతియేటా 15,000 రూపాయలతో పాటుగా వరిపంటకు 500రూపాయల బోనస్ అందచేస్తామన్నారు. యువవికాసం పథకం ద్వారా ప్రతి మండలంలో విద్యా భరోసా కార్డులు ఏర్పాటుచేసి, మెరుగైన విద్యకోసం ఐదు లక్షల రూపాయలు సహాయం సహాయం అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అనసూర్య, మండల,పట్టణ అధ్యక్షులు పులి సైదులు, దొడ్డాడానియెలు,మండల ప్రధాన కార్యదర్శి అరెం కిరణ్, మండల సర్పంచులు పాయం



లలిత,పాయం స్వాతి, కల్తీ పద్మ,తాటి చుక్కమ్మ, ఛాట్ల భాగ్యమ్మ,ఎంపీటీసీ మండల రాము, నాయకులు జీ.వీ భద్రం,నంద కిషోర్,కుక్కల వెంకటేశ్వర్లు,వెంకట నారాయణ,పట్టణ నాయకులు మడుగు సాంబమూర్తి,బోళ్ళ సూర్యం,చిల్లా శ్రీనివాస రావు,మండల నాయకులు తాటి బిక్షం, ముక్తి కృష్ణ,సువర్ణపాక సత్యనారాయణ,ఐలయ్య, కా భార్గవ్, ఊరుగొండ ధనుంజయ్,ఆముదాల ప్రసాద్,గుగ్లోత్ నాగార్జున,బియ్యని సుధాకర్,పాయం ఆంజనేయులు,దొడ్డి నగేష్, బండి ఆనంద్,సరికొండ మధు,దుర్గా, ఉల్లింగ సతీష్,అమృత కౌశిక్,తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు ఎంఎల్ఏ శంకుస్థాపన

**ఇల్లందు, అక్టోబర్ 08 (మనం న్యూస్):** ఇల్లందు పట్టణ పరిధిలో ఆదివారం ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ చేతుల మీదుగా 83. 66 కోట్ల రూపాయల అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన,. ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇల్లందు మున్సిపాలిటీ 24వ వార్డులో ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ జెకె కాలనీ రూపాయలు రూ.4.50 కోట్లు సిసి రోడ్లు డ్రైన్లు ఇన్ఫ్రాస్ట్రక్చర్ బుగ్గ వాగు వద్ద రూ. 13.66 (టి యు ఎఫ్ ఐ డి సి నిధులు)కమ్యూనిటీ మల్టీ యుటిలిటీ సెంటర్ డిఎంఎఫ్టి నిధులు రూపాయలు 20 కోట్లుసిసి రోడ్లు డ్రైన్లు ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఎస్డిఎఫ్ నిధులు రూపాయలు 25 కోట్లు మిషన్ భగీరథ కొత్త కాలనీ వాటర్ ట్యాంక్ ప్రారంభోత్సవం స్టేట్ గ్రాంట్ రూపాయలు 12.50 కోట్లుమోడల్ మార్కెట్ టి యు ఎఫ్ ఐ డి సి నిధులు రూపాయలు 8 కోట్లతో. ప్రజాప్రతినిధుల తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలన దేశానికి ఆదర్శమని బిఆర్ఎస్ పాలనలో గ్రామాలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు, జిల్లా గ్రంథాల సమస్య చైర్మన్ దిండిగాల రాజేందర్, మున్సిపల్ వైస్ చైర్మన్ సయ్యద్ జానీ పాషా, మున్సిపల్ కమిషనర్ డి ఈ నవీన్ కుమార్, ఏ ఈ కుమార స్వామి, ఏ ఈ శంకర్రావు, పి ఆర్



డి ఈ రచ్చ రామకృష్ణ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కోక్కు నాగేశ్వరావు, 11 వార్డ్ జెకె శ్రీను,24 వార్డ్ కౌన్సిలర్లులు ఇల్లందు పట్టణ అధ్యక్షుడు నాదెండ్ల శ్రీనివాసరెడీ. వర్కింగ్ ప్రెసిడెంట్ మనోహర్ తివారి, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, మహిళా అధ్యక్షురాలు నెమలి ధనలక్ష్మి, మహిళా కమిటీ పాల్గొన్నారు.

# బాల్య మిత్రుడి కుటుంబాన్ని స్నేహితులు

...రూ.2 లక్షల ఆర్థిక చేయూత

**ఇల్లందు, అక్టోబర్ 08 (మనం న్యూస్):** ఇల్లందు 21 ఫీట్ క్వార్టర్స్ ఏరియా చెందిన బుల్లెద్దుల నాగరాజు హైదరాబాదు లో రైల్వే ట్రాక్ దాటుతున్న సమయంలో ట్రైన్ తగిలి మృతి చెందాడు. విషయం తెలిసిన బంధువర్గం స్నేహితులు శోకసముద్రంలో మునిగారు. ఎట్టకేలకు ఆదివారం దశదినకర్మలు నిర్వహించిన సందర్భంలో బాల్యమిత్రులు కార్యక్రమానికి హాజరైనారు. బాల్యమిత్రుడి కొడుకు పేరు మీద రెండు లక్షల రూపాయల ఫిక్స్డ్ డిపాజిట్ చేసి వారికి అందించారు. ఇటీవల రైలు ప్రమాదంలో హైదరాబాదులో మృతి చెందిన ఇల్లందు మండల వాసి 21 ఫిట్ ఏరియా కు చెందిన బొల్లెద్దుల నాగరాజు కుటుంబానికి ఆయన చిన్ననాటి స్నేహితులు ఆర్థిక చేయూతను అందించారు. సింగరేణి పాఠశాలలో1995 -96 వరకు కలిసి చదువుకున్న స్నేహితులంతా కలిసి మృతుడు నాగరాజు ఏకైక కుమారుడైన బొల్లెద్దుల సౌర్య పేరిట రెండు లక్షల రూపాయల ఫికస్డ్ డిపాజిట్ చేసి ఆ కుటుంబానికి ఆర్థిక చేయూతను అందించారు. స్నేహితులంటే గెట్ టుగెదర్ పెట్టుకోవడం సంబరాలు చేసుకోవడం చిట్ చాట్ చేసుకోవడం కాదని ఆపదలో ఉన్న స్నేహితుడు కుటుంబాలను ఆదుకోవడమే నిజమైన స్నేహం అని నాగరాజ్



స్నేహితులు ఆ కుటుంబానికి ఆర్థిక చేయూతనందించి పలువురికి ఆదర్శంగా నిలిచారు. వీర అందించిన ఆర్థిక భరోసాని స్థానిక పెద్దలు అభినందించారు.

# ఎండు గంజాయి పట్టివేత

**పాల్వంచ, అక్టోబర్ 8 (మనం న్యూస్):** ఒరిస్సా రాష్ట్రం మల్కనగిరి నుండి హైదరాబాదుకు ఆర్టీసీ బస్సులో తరలిస్తున్న నిషేధిత 10 కేజీల రెండున్నర లక్షల విలువగల ఎండు గంజాయిను ఎక్సైజ్ అధికారులు స్వాధీనం చేసుకొని మల్ల పడియామి అను వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. బూర్గంపాడు నుండి పాల్వంచకు తరలిస్తున్న 20 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకొని ఒక వ్యక్తిని అదుపులో తీసుకున్నారు. ఎక్సైజ్ సీఐ గుర్నాథ్ రాథోడ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## దమ్మపేటలో కాంగ్రెస్ నాయకుల ఆత్మీయ సమ్మేళనం



**దమ్మపేట, అక్టోబర్ 8(మనం న్యూస్) :** దమ్మపేట గ్రామంలో ఆదివారంవినాయక ఫంక్షన్ హాల్ లో మండల కాంగ్రెస్ నాయకుల ఆత్మీయ సమ్మేళనం మద్దిశెట్టి సత్యప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ టిక్కెట్టు ఎవరికి వచ్చినా అందరం కలిసికట్టుగా పని చేసి అత్యధిక మెజార్టీతో అభ్యర్థిని గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. కొంతమంది నాయకులు మాట్లాడుతూ టీఆర్ఎస్ లో కష్టపడి పని చేస్తున్నప్పటికీ వారికి ఎలా ఎన్ని పోటు పొడవాలో బాగా తెలుసని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో వందలాది మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేశారు. ఈ కార్యక్రమంలో మద్ది శెట్టి సత్య ప్రసాద్, ఎంపీపీ, కొయ్యల అచ్యుతరావు, ఎర్ర వసంతం, మాజీ ఆత్మ కమిటీ జురి సత్యనారాయణ, పోతినేని శ్రీరామ వెంకటరావు, ఆలపాటి ప్రసాద్, కోటగిరి సత్యంబాబు, కుకల కుంట రమేష్ ,పానుగంటి సత్యం, అత్తులురి వెంకట రామారావు , మన్నెం అప్పారావు (,మాజీ ఎంపీటీసీ) ,రావు గంగాధర్ రావు ,చీకటి శ్రీను, ప్రతాపనేని ప్రసాద్, కెక్కిరాలరమేష్ ,దొడ్డ సత్యం,మోరంపుడి గోపాలరావు(మోధుల గూడెం మాజీ గ్రామ అధ్యక్షులు),దొడ్డ కృష్ణారావు, కసాని నాగ ప్రసాద్,బుధ కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే రేగా కాంతారావు పై ఫిర్యాదు చేసిన బిజెపి నాయకులు

### మణుగూరు టౌన్ అధ్యక్షుడు లింగంపల్లి రమేష్



**మణుగూరు, అక్టోబర్ 8 (మనం న్యూస్) :** మణుగూరు పట్టణంలో గల అంబేద్కర్ విగ్రహానికి అవమానం జరిగిన సంఘటనపై ఎంఎల్ఏ రేగా కాంతారావుపై బిజెపి నాయకులు మణుగూరు సీఐ రమాకాంత్ కి ఫిర్యాదు చేశారు. ఈ నెల 7న సాయంత్రం అంబేద్కర్ సెంటర్లో నిర్వహించిన సభ సందర్భంగా అంబేద్కర్ విగ్రహం చుట్టూ బిఆర్ఎస్ పార్టీ జెండాలు పెట్టి ఘోరంగా అవమానించారని, కెసిఆర్ పాలనలో రాజ్యాంగ నిర్మాతకే రక్షణ కరువైందని, ఇంత జరుగుతున్న స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోకపోవడం అంబేద్కర్ ని ముమ్మాటికి అవమానించడమే అని బిజెపి నాయకులు పేర్కొన్నారు. వెంటనే పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు పై తక్షణమే చర్యలు తీసుకోవాలని సిఐకి ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు లింగంపల్లి రమేష్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ముత్యాల వెంకటేశ్వరరావు, రాష్ట్ర గిరిజన మోర్చా అధికార ప్రతినిధి ఈసాల వెంకటేశ్వర్లు, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షుడు అన్నాబత్తుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు కమ్యూనిటీ హాల్ కు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రేగా



**బూర్గంపహాడ్, అక్టోబర్ 8 (మనం న్యూస్):** బూర్గం పహాడ్ మండల పరిధిలోని సారపాక గ్రామంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఎంఎల్ఏ రేగా కాంతారావు 50 లక్షల నిధులు మంజూరు చేసి ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ మండల జెడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత బిఆర్ ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్ పిఎసిఎస్ చైర్మన్ బిక్కసాని శ్రీనివాస్ మండల నాయకులు కాపు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బ్రోకర్ మాటలు నమ్మొద్దు!

...డబ్బు సంచులతో వచ్చి ఉపన్యాసాలు దంచిపోతారు!!
...సీఎం కేసీఆర్ పరిపాలన తెలంగాణకు శ్రీరామరక్ష!
...రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**తొర్రూరు, అక్టోబర్ 8 (మనం న్యూస్):** కాంగ్రెస్ బ్రోకర్ మాటలను నమ్మొద్దు. వాళ్లు డబ్బు సంచులతో వచ్చి ఉపన్యాసాలు దంచిపోతారు. ప్రజలకు మొండి చేయి చూపిస్తారు. ఎప్పటికైనా తెలంగాణకు సీఎం కేసీఆర్ పరిపాలనే శ్రీరామరక్ష. సార్ ను నమ్ముకుంటే మనం చల్లంగా ఉంటాము. ప్రజలు అప్రమత్తంగా ఉండి మరోసారి సీఎం కేసీఆర్ కు అవకాశం కల్పించాలని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు పట్టణంలో ప్రముఖ రియల్టర్ బొమ్మన బోయిన రాజేందర్ యాదవ్ కేటీఆర్ సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. కాగా ఆయన ఆదివారం తొర్రూరులో భారీగా నిర్వహించిన యాదవ సింహ గర్జన కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ, కాంగ్రెస్ దుష్ట పరిపాలన వలె తెలంగాణ ప్రజలు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. దేశాన్ని ఏకధాటిగా 40 ఏళ్ల పాలించిన కాంగ్రెస్ వాళ్లు ఇవ్వాళ సీఎం కేసీఆర్ అందిస్తున్న దళిత బంధు, రైతుబంధు, రైతు బీమా, పెన్షన్లు, కెసిఆర్ కిట్లు వంటి పథకాలను అమలు చేశారా? అని ఆయన ప్రశ్నించారు. వాళ్లు పరిపాలిస్తున్న రాష్ట్రాల్లో ఇలాంటి పథకాలను అమలు చేస్తున్నారా? అక్కడ ఇవ్వని కాంగ్రెస్ తెలంగాణలో అలవి గాని హామీలు ఇస్తున్నదని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేది లేదు. జనాలకి ఇచ్చేది లేదు అన్నారు. అలాంటి వాళ్ళను నమ్ముకుంటే నట్టేట మునిగినట్లే నని చెప్పారు. తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చి రాష్ట్రంలో అనేక వినూత్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రారంభించి అమలు చేస్తూ ప్రజలను అన్ని విధాలుగా కంటికి రెప్పలా కాపాడుకుంటూ తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపిన సీఎం కేసీఆర్ పాలనే తెలంగాణ కు శ్రీరామ రక్ష! కెసిఆర్ సర్ బాగుంటే, మనం బాగుంటాము. బి అర్ ఎస్ ప్రభుత్వాన్ని, సీఎం కెసిఆర్ ను మనం కాపాడుకోవాలి. మనల్ని కెసిఆర్ గారు కంటికి రెప్పలా కాపాడుకుంటారు. అని, మరోసారి కెసిఆర్ ను గెలిపించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.రాజేందర్ కు తగిన గుర్తింపుబిఆర్ఎస్ లో చేరిన బొమ్మన బోయిన రాజేందర్ కు త్వరలోనే తగిన గుర్తింపు గౌరవం దక్కేలా చూసే బాధ్యత నాదని మంత్రి ఎర్రబెల్లి హామీ ఇచ్చారు. ప్రజల్లో మంచి పేరు సంపాదించుకొని ప్రజాసేవకే అంకితమైన రాజేందర్ ను కడుపులో పెట్టుకునే బాధ్యత నాదేనని మంత్రి తెలిపారు. అయ్యప్ప గుడికి విరాళంతొర్రూర్ లోని అయ్యప్ప గుడికి బొమ్మన బోయిన రాజేందర్ యాదవ్ అందించిన 15 లక్షల రూపాయల చెక్కులు మంత్రి తన చేతుల మీదుగా సంబంధిత దేవాలయ ట్రస్టుకు అందజేశారు.అలాగే మంత్రి సైతం ఆ గుడికి 10 లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. గంగమ్మ గుడి దేవాలయ నిర్మాణానికి మంత్రి మరో 10 లక్షల రూపాయలను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు.అంతకుముందు తొర్రూరు పట్టణంలోని బాల కేంద్రం నుండి ఆర్ అండ్ బి అతిథి గృహం మీదుగా ఎల్ వై ఆర్ గార్డెన్ వరకు భారీ ఎత్తున బైక్ ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీలో మంత్రి ఓపెన్ టాప్ వాహనమెక్కి ప్రజలకు అభివాదం చేస్తూ పయనించారు. ఈ సందర్భంగా మంత్రికి యాదవులు భారీ ఎత్తున పాల్గొని ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు యాదవ సంఘాల ప్రముఖులు అనేకమంది యాదవులు మహిళలు యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆశాలకు రూ.18 వేల వేతనం ఇవ్వాలి

**సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్**




**గార్ల, అక్టోబర్ 08(మనం న్యూస్):** ఆశాలకు 18 వేల రూపాయల ఫిక్స్డ్ వేతనం అందించాలని సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్ల రాష్ట్ర యూనియన్ నిరవధిక సమ్మె పిలుపులో భాగంగా ఆదివారం స్థానిక నెహ్రూ సెంటర్ నుండి పురవీధుల గుండా ఆశ వర్కర్లు రెండవ రోజు నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం కందునూరు శ్రీనివాస్ మాట్లాడుతూ ఆశా వర్కర్లకు పిఎఫ్ ఈఎస్ఐ ప్రమాద బీమా రిటైర్మెంట్ బెనిఫిట్ సౌకర్యాలను కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆశా వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పిస్తూ హెల్త్ కార్డులు ప్రమాద భీమా కింద ఐదు లక్షల రూపాయలు రిటైర్మెంట్ తరువాత ఐదు లక్షలు ఇవ్వాలని అన్నారు. ఏఎన్ఎం జీఎన్ఎమ్ పోస్టులలో ఆశలకు ప్రమోషన్లు కల్పిస్తూ ఆశాలకు జాబ్ చార్ట్ విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశాలు రమా, దేవి, ఉమా, ఆశా, రమణ, జ్యోతి, మంగతాయారు, నాగమణి, పుష్ప, నమ్మి తదితరులు పాల్గొన్నారు.

## అంబటి మహేందర్ రెడ్డి కి వాకర్స్ సన్మానం



**కేసముద్రం రూరల్, అక్టోబర్ 08(మనం న్యూస్):** మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా ఇటీవల నియమితుడైన కేసముద్రం వాకర్స్ క్లబ్ సభ్యుడు అంబటి మహేందర్ రెడ్డిని ఆదివారం కేసముద్రం వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు.అమీనాపురం వాకర్స్ ట్రాక్ వద్ద క్లబ్ అధ్యక్షుడు బచ్చు పరమేశ్వర్ అధ్యక్షతన సన్మాన కార్యక్రమంలో అంబటి మహేందర్ రెడ్డిని శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.ఆకర్ష క్లబ్ సభ్యుడైన అంబటి డిసిసి ఉపాధ్యక్షుడిగా ఎన్నికవ్వడం పట్ల శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ సభ్యులు వోలం కృష్ణమూర్తి,యాకూబ్ రెడ్డి,ఉప్పల యాకాంతం,వోలం మురళి,ప్రవీణ్ కుమార్,ఆరుద్రపు శ్రీనివాస్,మడుపు కృష్ణమూర్తి,బండి సంపత్ కుమార్, చిదురాల వసంతరావు, కొత్తపల్లి శేఖర్,వెంకటేశ్వర్లు,వోలం సతీష్,సందీప్,దూదికట్ల రామాచారి,పిన్ని రాము,గిరి తదితరులు పాల్గొన్నారు.

# పి.వై.ఎల్ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

**కేసముద్రం రూరల్, అక్టోబర్ 08(మనం న్యూస్):** ప్రగతిశీల యువజన సంఘం (పి.వై.ఎల్) రాష్ట్ర మహాసభ అక్టోబర్ 12,13న మహబూబాబాద్ లో జరుగనున్నాయి. ఈ సందర్భంగా కేసముద్రం మండల కేంద్రంలో పోస్టర్ ఆవిష్కరణ చేశారు.యువతరం సమస్యలపై మూడున్నర దశాబ్దాలుగా పి వై ఎల్ పోరాడుతుందని పైండ్ల యాకయ్య తెలిపారు. రాష్ట్రంలో నిరుద్యోగుల శాతం తీవ్ర స్థాయికి పెరుగుతుందని ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడంలేదని వారు అన్నారు. గ్రామీణ యువకులకి ఉపాధి హామీ అవకాశాలు కూడా కల్పించడం లేదన్నారు. కెసిఆర్ పాలనలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వకపోవడం దుర్మార్గం అన్నారు.యువత సమస్య కోసం యువకులందరిని సమీకరించి పోరాడుతామని,ఆ వెలుగులోనే మహాసభలు దోహదపడ తాయని తెలిపారు .అక్టోబర్ 12న మహబూబాబాద్ పట్టణంలో యువకులతో భారీ ర్యాలీ, బహిరంగ సభ ఉంటుందని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పి.వై.ఎల్ రాష్ట్ర నాయకులు పైండ్ల యాకయ్య,మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు కందాల రంగయ్య,ఇరుగు అనిల్,జంపాల రాము,సుమన్,పి.డి.ఎస్.యు జిల్లా కార్యదర్శి సంతోష్ పాల్గొన్నారు.




## బీటీ రోడ్డు నిర్మాణానికి ఎంఎల్ఏ శంకుస్థాపన

**కేసముద్రం రూరల్, అక్టోబర్ 08(మనం న్యూస్):** కేసముద్రం మండలంలోని ధన్నసరి గ్రామం నుండి చెరువు ముందు తండ వరకు మూడు కోట్ల రూపాయలతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు చూసి ధన్నసరి గ్రామం కాంగ్రెస్ వార్డు మెంబర్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన 50 కుటుంబాలు ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. కొత్తగా పార్టీలోకి వచ్చిన వారిని కొత్త పాత అనే బేధం లేకుండా కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ సర్పంచ్ సింగిల్ విండో డైరెక్టర్ కొండ్రెడ్డి శ్రీవాణి రవీందర్ రెడ్డి, ,ఎంపీపీ వోలం చంద్రమోహన్,జెడ్పీటీసీ శ్రీనాథ్ రెడ్డి,మార్కెట్ ఛైర్మన్ నీలం సుహాసిని దుర్గేశ్,సర్పంచుల ఫోరమ్ జిల్లా అధ్యక్షుడు మాదారపు సత్యనారాయణ రావు,మండల అధ్యక్షుడు నజీర్ అహ్మద్,కేసముద్రం పట్టణ అధ్యక్షుడు గుగులోత్ వీరు నాయక్,బారాసా గ్రామనాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కరెంట్ షాక్ తో మేస్త్రి గడ్డం మురళి మృతి

**కేసముద్రం రూరల్ 08 (మనం న్యూస్):**



కేసముద్రం విలేజ్ హై స్కూల్ సమీపంలో సుతారి మేస్త్రి పని చేస్తున్నటువంటి ఇద్దరు వ్యక్తులు ఒకరు గడ్డం మురళి, మరొకరు వేముల యాకయ్య ఇద్దరు కలిసి నిర్మాణం జరుగుతున్న బిల్డింగ్ పైన పని చేస్తున్న తరుణంలో ఐరన్ రాడ్ బెండు చేసే క్రమంలో పక్కన ఉన్న లెవెన్(11) కె.వి ట్రాన్స్ఫార్మర్ కరెంటు తీగలు సమీపంలో ఉన్నందున ఈ రాడ్డు వెళ్లి తీగల మీద పడడంతో మొదట వేముల యాకయ్య షాక్ కు గురికాగా ఆయనను తప్పించే క్రమంలో గడ్డం మురళి షాక్ కు గురై మృతి చెందాడు, మురళికి ఒక పాప ఒక బాబు ఉన్నారు.చైతన్య నగర్ కాలనీకి చెందిన యాకయ్య స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. ఒకే గ్రామానికి చెందిన వారు కావడంతో గ్రామస్తులు కన్నీటి పర్యంతమయ్యారు.

# బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే యాదవుల సంక్షేమం

- 5 లక్షల కోట్లతో గొర్రెల పంపిణీ పథకం అమలు
- పదవుల్లో రాజేందర్ యాదవ్ కు సముచిత గౌరవం
- రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయాకర్ రావు



**తొర్రూరు, అక్టోబర్ 8 (మనం న్యూస్):** యాదవుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని, బీఆర్ఎస్ పాలనలోనే యాదవులకు తగిన గుర్తింపు లభించిందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తెలిపారు.యాదవ సంఘం రాష్ట్ర నాయకుడు, రియల్టర్ బొమ్మన బోయిన రాజేందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం డివిజన్ కేంద్రంలో యాదవ సింహ గర్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముందు పాల కేంద్రం నుంచి బస్టాండ్ వరకు వందల వాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం ఎల్ వై ఆర్ గార్డెన్ లో నిర్వహించిన యాదవ సింహ గర్జన సభలో బొమ్మన బోయిన రాజేందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఆయన అనుచరులు వందల సంఖ్యలో మంత్రి సమక్షంలో బి ఆర్ ఎస్ లో చేరారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ....76 ఏండ్ల స్వతంత్ర భారతదేశంలో ఏ ప్రభుత్వం గుర్తించని యాదవులను ముఖ్యమంత్రి కేసీఆర్ గుర్తించి ఎన్నో విధాలుగా వారి సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని తెలిపారు.రాజకీయంగా, సామాజికంగా తెలంగాణలో యాదవులకు ప్రత్యేక గుర్తింపు లభించిందని చెప్పారు. చరిత్రలో ఎన్నడూలేని విధంగా యాదవుల్లో ఐదుగురికి శాసన సభ్యులుగా, ఒకరికి రాజ్యసభ సభ్యుడిగా అవకాశం కల్పించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్కే దక్కుతుందని అన్నారు.సంక్షేమ భవనం నిర్మాణం కోసం కోకాపేటలో రూ. 250 కోట్ల విలువ కలిగిన 5 ఎకరాల భూమిని ఇవ్వడంతోపాటు, నిర్మాణానికి రూ.5 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. బడుగు, బలహీనవర్గాల పిల్లల విద్య కోసం రాష్ట్రంలో 200 గురుకుల పాఠశాలలు నిర్మించి ఉచితంగా విద్య, పుస్తకాలు, దుస్తులను అందిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని యాదవులు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలని కోరారు.యాదవులను ప్రోత్సహించేలా 75 శాతం సబ్సిడీపై గొర్రెలను అందిస్తున్నది ఒక్క తెలంగాణ ప్రభుత్వమని చెప్పారు. అర్హులైన లబ్ధిదారులు త్వరగా డీడీలు చెల్లిస్తే వారికి గొర్రెల యూనిట్లు పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. రాజేందర్ యాదవ్ కు త్వరలో సముచిత పదవి కేటాయించి గౌరవిస్తానని హామీనిచ్చారు. బీరప్ప గుడి నిర్మాణానికి రూ. 10 లక్షలు, గంగమ్మ గుడి నిర్మాణానికి రూ. 10 లక్షల కేటాయిస్తున్నట్లు మంత్రి హామీని ఇచ్చారు. పట్టణంలోని బీరప్ప గుడికి నగదు రూ.2 లక్షలు అందజేసి, మహబూబాబాద్ రోడ్డులోఅయ్యప్ప స్వామి గుడికి రాజేందర్ యాదవ్ గతంలో 16 లక్షల విలువగల భూమిని విరాళంగా అందించగా సదరు భూపత్రాలను మంత్రికి అందజేశారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్, పిఏసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్ రైతు బంధు జిల్లా సమితి సభ్యుడు కిషోర్ రెడ్డి, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బిందు శ్రీనివాస్, కౌన్సిలర్ దొంగరి రేవతి, నాయకులు గుండాల నరసయ్య, దొంగరి శంకర్,ముద్దసాని సురేష్, మణిరాజ్, తూర్పాటి రవి, కొలుపుల మల్లయ్య, యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఓబీసీల ఐక్యతతోనే రాజ్యాధికారం



**తొర్రూర్, అక్టోబర్ 8 (మనం న్యూస్):** ఓబీసీల ఐక్యతతోనే రాజ్యాధికారం సాధ్యమని అఖిల భారత అత్యంత వెనుకబడిన ప్రజల సునామీ పార్టీ జిల్లా అధ్యక్షుడు పంజాల యాకేందర్ గౌడ్ అన్నారు.ఆదివారం మండలంలోని గుర్తురు గ్రామంలో సునామీ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా యాకేందర్ గౌడ్ మాట్లాడుతూ....కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నాయని తెలిపారు. ప్రధాన పార్టీలు బీసీలను ఓటర్లుగానే చూస్తున్నాయనే తప్ప వారికి జనాభా దామాషా ప్రకారం ఎంపీ ఎమ్మెల్యే సీట్లు కేటాయించడం లేదన్నారు. జనాభాలో బీసీల వాటా అత్యధికమని, ఆ ప్రజల సహకారంతో గద్దెనెక్కిన ప్రభుత్వాలు వారి ఆకాంక్షలను నెరవేర్చడం లేదన్నారు.వెనుకబడిన తరగతులకు అధికారం , ఆత్మగౌరవం, పార్లమెంటరీ ప్రజాస్వామ్యం కోసం అత్యంత వెనుకబడిన తరగతుల ప్రజల సునామీ పార్టీ చిత్తశుద్ధితో కృషి చేస్తుందని తెలిపారు. బీసీల రాజకీయ చైతన్యం కోసం అత్యంత వెనుకబడిన ప్రజల పార్టీ జాతీయ అధ్యక్షుడు చీకటి భూపాల్ గౌడ్ పార్టీ స్థాపించారని తెలిపారు. అగ్రవర్ణాల ఆధిపత్యం లో ఉన్న పార్టీలు బీసీలను అణగదొక్కుతున్నాయని దుయ్యబట్టారు. దేశంలో ఓ బీసీలు రాజకీయ శక్తిగా ఎదుగుతున్నారని, వారిలో చైతన్యం కల్పించేందుకే సునామీ పార్టీ ఏర్పాటు చేశామని తెలిపారు. బీసీ వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న పార్టీలకు వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని కోరారు. రాజకీయాల్లో, సమాజంలో మార్పు కోసం ఓబీసీలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి బొమ్మెర ఎల్లా గౌడ్, మండల అధ్యక్షుడు పంజాల సాయి నాయకులు మల్లయ్య, శ్రీధర్, అశోక్, ఉప్పలయ్య, సాయిమల్లు తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించిన యువకులను సన్మానించిన జడ్పీటిసి దంపతులు



**తొర్రూరు, అక్టోబర్ 8 (మనం న్యూస్):** తెలంగాణ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు ఇటీవల విడుదల చేసిన కానిస్టేబుల్ తుది ఫలితాలలో సత్తాచాటి ఉద్యోగాలు పొందిన బందు మనోజు, మంగళపల్లి సురేష్, మంగళపల్లి నాగరాజు లను ఆదివారం తొర్రూరు జడ్పీటీసీ, జడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్, సభిహ భాను స్వీట్ తినిపించి, శాలువాతో సన్మానం చేసారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పేదరికం నుండి వచ్చి ఇలా పట్టుదలతో చదివి ప్రభుత్వ ఉద్యోగం సాధించి తల్లిదండ్రుల కళలను సహకారం చేయడం చాలా సంతోషం. భవిష్యత్ లో ఉన్నత శిఖరాలను ఎందుకోవాలని తల్లిదండ్రులకు, సొంత గ్రామానికి మంచి చేయాలనీ అన్నారు.మేము ఉద్యోగం సాధించడంలో మాకు అండగా ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ నిలిచింది, ట్రస్ట్ ద్వారా ఉచిత వ్రాత పరీక్ష శిక్షణ, దేహ దారుడ్యా శిక్షణ ఇచ్చి మమ్మల్ని ప్రోత్సహించారని ఉద్యోగం సాధించిన యువకులు అన్నారు .ఈ కార్యక్రమంలో తొర్రూరు మున్సిపాలిటీ 6వ డివిజన్ అధ్యక్షులు రాయిశెట్టి వెంకన్న,బందు యాకసాయిలు మంగళపల్లి వెంకన్న,మంగళపల్లి సుధాకర్, మంగళపల్లి నాగరాజు, మంగళపల్లి శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## పసుపు బోర్డు ఏర్పాటు హర్షనీయం...

**– బీజేపీ ఆధ్వర్యంలో మోడీ చిత్రపటానికి పాలాభిషేకం**

**–గిరిజనమోర్చా రాష్ట్ర నాయకులు బానోత్ ప్రభాస్ నాయక్**



**దంతాలపల్లి, అక్టోబర్08(మనం న్యూస్):** భారత నరేంద్ర మోడీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి జాతీయ టర్మిక్ బోర్డ్ కేటాయించిన సందర్భంగా దంతాలపల్లి మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బాన సంచాలు కాల్చి నరేంద్ర మోడీ గారి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు ఈ సందర్భంగా నియోజక వర్గ నాయకులు ప్రభాస్ నాయక్ మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ దేశం లో గొప్ప పరిపాలనను అందిస్తున్నాడు అని అన్నారు,మరోసారి కూడా కేంద్రం లో బీజేపీ వస్తుందని అన్నారు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.మరొకసారి ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ రైతు పక్షపాతి అని, తెలంగాణ రాష్ట్రంలో రైతులకు పెద్దపీట వేసిందని బిజెపి మానుకోట జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో డోర్నకల్ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ తాడ పూర్ణచందర్ రెడ్డి, గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బానోత్ ప్రభాస్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి దాసరి మురళి, మండల ఉపాధ్యక్షులు అల్లం సాయికుమార్, మండల నాయకులు మల్పరాజు ఉమేష్, శివ, తదితరులు పాల్గొన్నారు.

# భారత్ గ్యాస్ డీలర్లపై కఠిన చర్యలు తీసుకోవాలి

**–బిజెపి మానుకోట జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్**



**దంతాలపల్లి, అక్టోబర్ 8 (మనం న్యూస్):** దంతాలపల్లి మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మండల ఉపాధ్యక్షులు అల్లం సాయికుమార్ అధ్యక్షతన ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిజెపి మానుకోట జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వంటగ్యాస్ ధరలను తగ్గించి ఉజ్వల యోజన లబ్ధిదారులకు రు. 603 లకు సాధారణ గ్యాస్ వినియోగదారులకు రు.903 లకు కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ ధరను తగ్గించినప్పటికీ మానుకోట జిల్లాలలో పలుచోట్ల భారత్ గ్యాస్ డీలర్లు అక్రమ అధిక వసూళ్లకు పాల్పడుతున్నారన్నారు దంతాలపల్లి మండలంలో ఉజ్వల పథకం కింద మంజూరు అయిన లబ్ధిదారుల వద్ద గ్యాస్ సిలిండర్ ధర ఒక్కొక్కరి వద్ద సుమారు రు 1050 వసూలు చేస్తూ, సాధారణ గ్యాస్ వినియోగదారుల వద్ద రు 1250 వసూలు చేస్తున్న స్థానిక భారత్ గ్యాస్ డీలర్ పై కఠిన చర్యలు తీసుకొని సంబంధిత ఏజెన్సీని సీజ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. సంబంధిత డీలర్ ఇక్కడ ఉన్న అక్రమ అధికారులు కుమ్మక్కై పర్సెంటేజీలు పంచుకుంటున్నారని సంబంధిత ఉన్నత అధికారులు సమగ్ర విచారణ జరిపి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ మానుకోట జిల్లా పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో డోర్నకల్ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ తాడ పూర్ణచందర్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి దాసరి మురళి, శివకుమార్, రమేష్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.